# భవాని

## కవిత్వం - 2

(2001-2012)



అక్షరం నా అస్తిత్వం ✿ హైదరాబాద్ నానీలు

కోయిలా పాడవే ✿ కెరటం నా కిరీటం ✿ రగిలిన క్షణాలు

# భవాని కవిత్వం-2

(2001-2012)

అక్షరం నా అస్తిత్వం, హైదరాబాద్ నానీలు, కోయిలా పాడవే,
కెరటం నా కిరీటం, రగిలిన క్షణాలు

**డా॥ సి. భవానీదేవి**

**హిమబిందు పబ్లికేషన్స్**
102, గగన్‌మహల్ అపార్టుమెంట్స్, హైదరాబాద్ - 500 029.
2014

**భవాని కవిత్వం-2 (2001-2012)**

*Collection of Poetry by* ***Dr. C. Bhavani Devi***

Published 2014

Price : **Rs. 400/-**

*For Copies :*

**Dr. C.S.R. Murthy**

Himabindu Publications

102, Gaganmahal Apartments,

Domalguda, Hyderabad - 500 029.

Phone : 040-2763 6172

&

**Visalandhra Publishing House**

Bank Street, Hyderabad

and all its Branches

*Cover Design & Typesetting :*

**Balaji Graphics**

Purushottam Apartments,

#106, 1st Floor, Gandhinagar,

Hyderabad - 500 080.

Phone : 040-2760 7125

*Printed at :*

# గ్రంథ సూచి


| | | |
|---|---|---|
| 2006 | అక్షరం నా అస్తిత్వం | 1-70 |
| 2007 | హైదరాబాద్ నానీలు | 71-136 |
| 2009 | కోయిలా పాడవే | 137-248 |
| 2009 | కెరటం నా కిరీటం | 249-348 |
| 2012 | రగిలిన క్షణాలు | 349-472 |

# నలభై ఏళ్ళుగా కవిత్వంతో నేను

నా గుండెచప్పుడే నా కవిత్వం. ఇన్నేళ్ళుగా కవిత్వంతో మమేకమవుతున్న నేను కవిత్వం ఒళ్ళోకి ఎప్పుడు చేరానో గుర్తులేదు గానీ ఇన్నాళ్ళుగా నా జీవితంలో ముఖ్యభాగంగా మారిందని నిశ్చయంగా చెప్పగలను. నలభైఏళ్ళ కవిత్వాన్ని ఒకచోట రెండు సమగ్ర సంపుటాలుగా కుప్పబోస్తున్నప్పుడు నన్నమితంగా ఆలోచింపజేసింది ఈ నిరంతరాన్వేషణకు మూలసూత్రమే!

తొలి కవిత నుండి నేటిదాకా అదే తాజాదనంతో అదే స్పందనానుభూతితో రాయగల్గుతున్నానంటే కవిత్వంతో కలిసి ప్రయాణించటమే కారణం. ఏ కవికయినా సొంత డిక్షన్ ఉండాలి. నాదైన శబ్ద ప్రపంచంలో నేను స్వీకరించింది, తృణీకరించిందీ చాలా ఉంది. జీవితంతో పెనవేసుకున్న తాత్వికతతోబాటు ఒక సామూహిక ఆనందం, వేదన, అస్తిత్వం, నా కవితా యాత్రలో భాగంగా ఉన్నాయి. ఆదర్శాల కవిత్వం అభిమతం కాదు. ఆదర్శంగా జీవించగలగటమే ముఖ్యమని నాకు తెలుసు. అందుకే ఒక సామాజిక భావన వ్యక్తిగత అస్తిత్వంలోకి ఒంపటం, ఒక వ్యక్తిగత అస్తిత్వాన్ని సామాజిక శక్తిగా నింపటం ద్వారా గాఢమైన కవితాస్పృహను పొందగలిగాను. నా సుఖదుఃఖాలు, చుట్టూ సమాజంలోని శిఖరాలు, అగాధాలూ ఇంత కవిత్వానికి ఊపిరిగా నిలిచాయి.

అక్షరం ఆనందింపజేస్తుంది. భయపెడుతుంది, అమ్మలా ఓదారుస్తుంది. బాల్యంనుంచి పుస్తక ప్రపంచంలో అక్షరాల ఉయ్యాలలో సేదతీరిన నేను ఎన్నెన్నో ఒత్తిళ్ళ తుఫాన్లలో కూడా చాలా రాత్రుల నిద్రను అక్షరాలుగా కరిగించుకున్నాను. అనేక సముద్రాల్ని అక్షరాల నావలోనే ఈదాను.

పది సంపుటాల కవిత్వాన్ని రెండు సమగ్ర సంపుటాలు చేయటానికి తొలినాళ్ళ సంపుటాల అలభ్యత కొంత కారణం. ఎవరి కవిత్వమైనా ఇన్నేళ్ళ కాలప్రవాహానికి ఎదురీది పొందిన మార్పుల్ని, పరిణతిని అంచనా వేయటానికి ఇటువంటి సంపుటాలు దోహదపడతాయనేది నిర్వివాదాంశం. ఈ క్రమంలో ఒకే వస్తువు మీద రాసిన కవితల్ని, కొన్ని మినీ కవితల్ని కూడా తొలగించటం

జరిగింది. విద్యార్థిదశ కవిత్వమైన తొలిసంపుటి 'నాలోని నాదాలు' మా నాన్నగారు శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మగారే ప్రచురించారు. బాపట్లలో శ్రీ నాగభైరవగారు దానిని ఆవిష్కరించటం ఇప్పటికీ మరపురాని దృశ్యం.

నిరంతరం ఇతర కవులను చదవటం తాజాదనాన్ని జిజ్ఞాసనూ పెంచుతుంది. మనిషికి దూరమయే కవిత్వాన్నీ, ప్రకృతి సహజ ప్రవృత్తుల్నీ గౌరవించని మనిషిని ఆదరించలేను. సామాజికం నుండి వైయక్తికంగా, వైయక్తికం నుండి సామాజికంగా పరివర్తనం చెందడం కవిత్వానికి పరిపూర్ణత ఇస్తుందని నమ్ముతాను. యీ పరివ్యాప్త ప్రయాణంలో అభిమానించి, ఆదరించిన పాఠకులకు, పత్రికలవార్కి, సహకవుల మిత్రత్వ సంస్కారానికి కృతజ్ఞత తెలుపుతూ నాలుగు దశాబ్దాల కవితాసృజనను మీముందుంచుతున్నాను.

భవాని


అక్షరం నా అస్తిత్వం
డా॥ సి.భవానీదేవి

# మూడు పదులు దాటిన యాత్రలో...

సరిగా ఏ క్షణంలో ఎప్పుడు అక్షరంగా మారానో గుర్తు లేదు. ఎప్పుడు కవిత్వమయ్యానో కథగా మారానో స్ఫురణలో లేదు. నా జీవనాకాశం నిండా అక్షరాల నక్షత్రాలే! అనుక్షణం నా సుఖదుఃఖాలనూ, ఉద్వేగాలనూ, ఆవేగాలనూ, అనుబంధాలనూ అల్లుకుందీ అక్షరాలే! అవే నా ఆత్మీయ స్వరాలు.

1973 సంవత్సరం నుండి నా కవిత్వం అచ్చు కావటం మొదలైంది. కథ తోడయ్యింది. సొంత పాదముద్రల్ని వెదుక్కుంటూ సాగిన క్రమపరిణామంలో వ్యక్తి సంవేదనలు సామాజిక కంఠాన్ని వెతుకుతున్నాయి. ప్రగతిశీల మానవీయ భావన నా కవితాత్మలో లీనమవటం నన్ను నేను పోల్చుకునే ప్రయత్నంలో భాగమే! సమాజ చైతన్యావిష్కరణలో వెల్లువెత్తిన స్పందనలకు మూలం జీవన పోరాటమే.

కవిత్వం సుతిమెత్తని జీవధార. ఎంత గ్రోలినా తనివి తీరదు. తపన ఆరదు. 'అక్షరం నా అస్తిత్వం' అనే ఈ కవితాసంపుటి నా కవితాయాత్రలో ఆరో మజిలి. నాలోని నాదాలు (1986), గవేషణ (1992), శబ్దస్పర్శ (1996), వర్ణనిశి (2001), భవాని నానీలు (2004) ఇంతకుముందు వచ్చాయి. ఇప్పుడు వెలువరిస్తున్న సంపుటిలోని కవితలన్నీ 2001-2006ల మధ్య రాసినవి.

మూడు పదుల సాహితీ ప్రస్థానంలో కవిత్వం, కథలు, నాటకాలు, సంగీత రూపకాలు, పాటలు, తాత్వికరచనలు, వ్యాసాలు, అనువాదాలు ఎన్ని ప్రక్రియలు రచనలు చేస్తున్నా నా అంతశ్చేతన కవిత్వమే! పోగొట్టుకున్న చోటే వెదుక్కోవాలి అన్నట్లు స్త్రీల జీవన సంక్లిష్టతలోంచి వ్యక్తిత్వాన్ని వెలికి తీయటం నా రచనల స్వభావం. పిల్లల లోకంలోకి వెళ్లటం, అమ్మతనాన్ని అర్థం చేసుకోవటం, స్త్రీ అస్తిత్వం పురుషులకి ఉపరితలంలోనే అర్థం కావటం బహుశ నా కవిత్వానికి ప్రేరణగా పనిచేసి ఉంటాయి. వివిధ స్త్రీ సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనటం, స్త్రీల జీవితాల్లోని చీకటికోణాలకు సంబంధించిన అంశాలపై పనిచేయటం, ఉద్యోగబాధ్యతల్లో స్త్రీల సంఘర్షణలు, కుటుంబం, సమాజం,

సంప్రదాయం, మతం ఇవన్నీ స్త్రీని ఎంతగా అణచివేతకు గురిచేస్తున్నాయో ప్రత్యక్షంగా చూస్తున్నాం. పలు విషయాల్లో స్త్రీ ఎంతగా అవమానింపబడుతోంది అనే ఆవేదనే నా అక్షరానికి అగ్ని.

అల్లావుద్దీన్ అద్భుత దీపంలా కవిత్వంతో మనుష్యుల్ని హఠాత్తుగా మారుస్తామనే భ్రమ నాకు లేదు. అయినా ఆలోచింపజేయాలనే ప్రయత్నం. రాత్రికి రాత్రి సమస్యలు పరిష్కారం కావు. పరిస్థితులు మారవు. అయినా కవిత్వం అమృతం కాబట్టి ఒక్కో చుక్కతో హృదయాలను తడుపుతుంటే కర్కశ హృదయాలు కూడా కరుణను వర్షిస్తాయని ఒక ఆశ. నేనే కాదు ఏ కవి అయినా కోరుకునేది అదే అనుకుంటాను.

కవిత్వాన్ని గుండెల నిండుగా ప్రేమిస్తాను. కవిత్వాన్ని ప్రేమించటం అంటే జీవితాన్ని ప్రేమించటమే. నా కవిత్వాన్ని అభిమానించే స్నేహితులతో బాటు నా పిల్లలు వంశీ, బిందులు కూడా జీవనయాత్రకు సార్థకతను కలిగించారు. మా వారు సరే!

కవిత్వమా! నా హృదయాన్ని నిత్య క్షాళితం చేస్తున్నందుకు కృతజ్ఞతలు.

**– డా॥ సి. భవానీదేవి**

# కవితాక్రమం


| | | |
|---|---|---|
| 1. | అక్షరం నా అస్తిత్వం | 7 |
| 2. | బడికెళ్లనమ్మా! | 9 |
| 3. | అడవిపాట | 11 |
| 4. | ద్వయం | 12 |
| 5. | చిరుస్పర్శ | 13 |
| 6. | పసివాళ్లుగానే ఉంటాం! | 14 |
| 7. | రివైండింగ్ | 16 |
| 8. | సారే జహాఁజే అచ్ఛా | 17 |
| 9. | ఇప్పుడైనా | 19 |
| 10. | కొత్తయాత్ర | 20 |
| 11. | కడలికాటు | 21 |
| 12. | సజీవజ్ఞాపిక | 23 |
| 13. | చమురువాసన | 25 |
| 14. | కట్టెబతుకు | 27 |
| 15. | ఆత్మజ | 28 |
| 16. | మాతృభాష | 30 |
| 17. | విద్యుల్లత నిద్రపోయింది | 31 |
| 18. | ఓ తారకా! | 33 |
| 19. | అవిశ్రాంతం | 34 |
| 20. | గళదేవత | 36 |
| 21. | గుడియా! | 37 |

| | | |
|---|---|---|
| 22. | అమూర్తం | 38 |
| 23. | కెరటం తాకని తీరం | 39 |
| 24. | అపరిచితం | 41 |
| 25. | స్నేహస్పర్శ | 42 |
| 26. | పుస్తకమా | 44 |
| 27. | స్నేహితుడా! | 46 |
| 28. | స్త్రీ | 47 |
| 29. | ఆకుపచ్చని దాహం | 48 |
| 30. | ఐక్యగీతం | 49 |
| 31. | ఓహ్.... తాజ్! | 51 |
| 32. | నాలో నేను | 53 |
| 33. | నీటిచెట్టు | 54 |
| 34. | మళ్లీ తెల్లారింది | 56 |
| 35. | తోడు | 57 |
| 36. | మరో మలుపు | 58 |
| 37. | ఏమో | 59 |
| 38. | దిండు | 60 |
| 39. | గుండె చప్పుడు | 62 |
| 40. | మనసు కోసం | 64 |
| 41. | ఆరుమడి | 65 |
| 42. | ఒక బృందావనం | 66 |
| 43. | భావపురి నుంచి భాగ్యనగరి దాకా | 68 |

# అక్షరం నా అస్తిత్వం

అమ్మా!
నేనిక్కడ బాగానే ఉన్నాను
కత్తి అంచుల మీద నడుస్తూ
సిలబస్‌లో లేని పరీక్షలు రాస్తూ....

రేపటి ప్రశ్నలేవో
ఏ జ్యోతిష్యమూ చెప్పదు
శబ్దాల మధ్య పేరుకున్న శూన్యంలా
కరచాలనాలు వెచ్చగా ఉండవు

మానవ సంబంధాలను
కీ బోర్డు మీద ఒత్తలేం కదా!
మనస్సు స్క్రీన్ మీద
అదృశ్య మౌనలిపి
దృశ్యాలన్నీ మంచు ముక్కల్లా
విరిగి పడుతుంటాయి
మేఘాల్లో నలిగిన
చినుకు లాంటి బాధను
పంచుకునే దిగంతరేఖవు
నువ్వే కదా అమ్మా!
ఏదో మాట్లాడుతున్నాను కదూ
పురుషత్వాన్ని
పల్లకీ ఎక్కించిన పరంపర గురించి
మాట్లాడుతున్నాను

సూర్యోదయానికీ
చీకటి బస్సుకీ... లాంచ్ బాక్స్‌కీ
చైల్డ్ కేర్ సెంటర్‌కీ మధ్య
ఎన్ని నవ్వులు రాలిపోయాయో
కరిగిపోయిన కలలు సరే!
వేగుచుక్కకూ నాకు స్నేహం కల్సిందక్కడే!

నా పల్లెలోని మట్టిపాదాలు
నగరం రోడ్ల పాలైనప్పుడు
ఎడారి ఎడదలను
తడపాలని నువ్వు నేర్పలేదు కదా!
ప్లాస్టిక్ ప్రశంసలే మిగిలాయి నాకిక
క్షణంలో అన్నీ అమర్చే
అద్భుత దీపాన్ని మరి!
ఈ మాత్రం నైపుణ్యం నీ చలవే
పుట్టింటి అరణంగా వచ్చిన వివక్ష
ప్రేమకు కనపడని గాయాలు
శారీరిక అవమానాలు
ఇన్నింటితో నేనెందుకు బాగుండనూ?

అయితే... నేనిప్పుడు అక్షరమై లేస్తున్నాను
నాకు యిష్టంలేని
ప్రవాహవేగానికి ఎదురీదుతున్నాను
నీ తరం ఆశ్చర్యపడేలా
నా తరంలో శిరసెత్తుతున్నాను
ఇక అక్షరమే నా అస్తిత్వం

*(జూన్ 2001)*

# బడికెళ్లనమ్మా!

వద్దంటే విన్పించుకోవు గానీ
బడంటే నాకెంతో భయమేస్తోందో నీకెలా చెప్పేది?
వీపుకో స్కూలు బ్యాగు
భుజానికో వాటర్ బాటిలూ
లంచ్ బరువుతో టంచనుగా పంపిస్తావు
అక్కడ నాకసలు ఊపిరాట్టం లేదమ్మా!

మన పెరటి గాలి సోకదు
మన కిటికీలోంచి దూకే వెల్తురూ లేదు
ఆకలేసినా దాహమేసినా
గుడ్లురిమి చూసే టీచర్ చూపులకి
అన్నీ అణిచేసుకునేంత భయం
బండెడు పుస్తకాల మోతలతో
బళ్ళో ఏముందమ్మా.... ప్రాణభయం తప్ప.....

మాలాంటి చిన్న పిల్లలెంతమందో
మసిబొగ్గులైన ఫోటోలు.... బొమ్మలు
పేపర్లు... టి.వి.లో చూసినా నీకర్థం కాలేదా?
ఇంక ఆ బడితోటలో పూలు పూయవనీ
ఆ ఆకాశంలో సీతాకోకచిలుకలెగరవనీ
నిన్నటి దాకా సూర్యుళ్లై మెరిసిన ఆ నేస్తాలు
అమావాస్యల్లో కల్సిపోయారనీ...
వాళ్లమ్మా నాన్నల కళ్లల్లో సముద్రాలై పొంగారనీ
తల్చుకుంటేనే... చెప్పలేనంత ఏడుపొస్తోంది

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhavani+Kavitvam+2**

* * *